# Telephonic conversation between External Affairs Minister Dr. S. Jaishankar and Foreign Minister of UAE HH Sheikh Abdullah bin Zayed Al Nahyan

January 18, 2022

# విదేశీ వ్యవహారాల మంత్రి డా. ఎస్. జైశంకర్ మరియు యూఏఈ విదేశాంగ మంత్రి గౌరవనీయ షేక్ అబ్దుల్లా బిన్ జాయేద్ అల్ నహ్యాన్ మధ్య టెలిఫోన్ సంభాషణ

జనవరి 18, 2022

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) విదేశాంగ మంత్రి గౌరవనీయ షేక్ అబ్దుల్లా బిన్ జాయేద్ అల్ నహ్యాన్‌తో భారత విదేశీ వ్యవహారాల మంత్రి (ఈఏఎం) డా. ఎస్. జైశంకర్ ఈ రోజు టెలిఫోన్‌లో సంభాషించారు. యూఏఈలో నిన్న జరిగిన ఉగ్రవాద దాడి, అందులో ఇద్దరు భారతీయుల మరణం గురించి వారు చర్చించారు.

దాడికి సంబంధించిన వివరాలను యూఏఈ విదేశాంగ మంత్రి ఈఏఎంతో పంచుకున్నారు. ఇద్దరు భారతీయుల మరణం పట్ల యూఏఈ ప్రభుత్వం తరఫున ఆయన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. మరణించిన వారి కుటుంబాలకు యూఏఈ ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ఆయన హామీనిచ్చారు. ఈ విషయంలో భారతీయ రాయబార కార్యాలయంతో తన మంత్రిత్వ శాఖకు చెందిన అధికారులు నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారు.

తన వంతుగా, ఈ ఉగ్రవాద దాడిని ఈఏఎం తీవ్రంగా ఖండించారు. ఈ రోజుల్లో కూడా అమాయక పౌరులపై ఇటువంటి దాడులు జరగడం ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదనీయం కాదని అలాగే అన్ని నాగరిక నిబంధలకు ఇది విరుద్ధమని ఆయన ఉద్ఘాటించారు. ఈ విపత్కర పరిస్థితిలో ప్రతిస్పందించేందుకు భారతీయ రాయబార కార్యాలయానికి యూఏఈ అధికారులు అందించిన తక్షణ సహాయాన్ని ఈఏఎం కొనియాడారు.

ఇటువంటి దాడి నేపథ్యంలో యూఏఈకి భారత్ తరఫున బలమైన సంఘీభావాన్ని ఈఏఎం తెలియజేశారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తన సూత్రీకరించబడిన వైఖరికి అనుగుణంగా, ఈ అంశంపై అంతర్జాతీయ వేదికల్లో యూఏఈ పక్షాన భారత్ నిలబడుతుందని ఆయన పేర్కొన్నారు.

మరణించిన వారి మృత దేహాలను భారత్‌కు తిరిగి తీసుకురావడానికి సంబంధించి, అబుధాబిలోని భారతీయ రాయబార కార్యాలయంతో విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సంప్రదింపులు జరుపుతోంది. ఆయా కుటుంబాలతో రాయబార కార్యాలయం సమన్వయం చేస్తోంది. గాయపడిన వారికి అవసరమైన అన్ని రకాల సహాయాన్ని కూడా వారు అందించారు.

**న్యూఢిల్లీ**
**జనవరి 18, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.